01ATP26F_01ATP26F.qxd 26-08-2025 PM 11:21 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 27 ఆగస్టు 2025 పేజీలు : 04

సాంఘిక సంక్షేమ శాఖలోని సమస్యలపై స్పందించిన మంత్రి

మంత్రికి స్వాగతం పలుకుతున్న అధికారులు , మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న వార్డెన్ల సంఘం నాయకులు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త

వార్త ప్రభావం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖలోని పలు సమస్యలపై మంగళవారము వార్త దినపత్రికలో సాంఘిక సంక్షేమ శాఖలో సమస్యల రాజ్యం..! అనే శీర్షికతో కథనం ప్రచురితం అయింది. జిల్లాకువచ్చిన శాఖమంత్రి డోలాబాల వీరాంజనేయులు ఆకథనంపై స్పందించారు. అదేవిధంగా ఆ కథనంలో వచ్చిన సమస్యలను డీడీ కుష్బూ కొఠారి మంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఇందుకు మంత్రి స్పందించి త్వరలోనే డీడీ, ఏఎస్ డబ్ల్యూఓ పోస్టులు, వార్డెన్లు, వర్కర్లఖాళీలను భర్తీ చేస్తామని, అదేవిధంగా గ్రేడ్1 పదోన్నతులు కల్పించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా ఇతర సమస్యలపై కూడా స్పందించారు. అదేవిధంగా వార్త కథనంలో వచ్చిన సమస్యలపై జిల్లా కలెక్టర్ కూడా స్పందించారు. అలాగే ప్రిన్సిపల్ సెక్రెటరీ, డైరెక్టర్ దృష్టికి కూడా వెళ్లాయి. త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశాఖఉద్యోగులు, ఆశాభావంవ్యక్తం చేస్తున్నారు.

మంత్రికి ఘన స్వాగతం : రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయులు రైలులో మంగళవారం ఉదయం 6:03 గంటలకు అనంతపురం కు చేరుకున్నారు. రైల్వే స్టేషన్ లో మంత్రికి డీడీ కుష్బూ కొఠారి, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్లు రామ్మోహన్, శ్రీనివాసులు, రాము నాయక్, ఎస్సీ రెసిడెన్షియల్ స్కూల్స్ జిల్లా కన్వీనర్ జయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముకుద, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడి అర్చన, పలువురు వార్డెన్లు వేర్వేరుగా పుష్పగుచ్చములు అందజేసి స్వాగతం పలికారు. అక్కడినుండి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు చేరుకున్నారు. అక్కడ కాసేపు విశ్రాంతి తీసుకున్నారు. ఆ తర్వాత ఉదయం 11 గంటల వరకు దళిత, గిరిజన సంఘాల నాయకుల ద్వారా అర్జీలు స్వీకరించారు. అలాగే మంత్రిని పలువురు డివిఎంసి సభ్యులు కలిశారు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు. అక్కడనుండి తన స్వగ్రామానికి మధ్యాహ్నం దాదాపు 2:30 గంటలకు రోడ్డు మార్గాన బయలుదేరి వెళ్లారు.

మెనూకు అనుగుణంగా ధరలు పెంచాలని వినతి : రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయులు మంగళవారం అనంతపురంకు వచ్చారు. ఆర్ అండ్ బిగ్ గెస్ట్ హౌస్‌లో మంత్రిని ఎస్సీ హాస్టల్స్ వార్డెన్ల సంఘం జిల్లా అధ్యక్షులు రాము నాయక్, ప్రధాన కార్యదర్శి సురాంజినేయులు ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ప్రస్తుత హాస్టల్ మెనూ ను 2023 సంవత్సరము నుండి అమలు చేస్తున్నామని. అప్పటి మార్కెట్ ధరలకు, ప్రస్తుత మార్కెట్ ధరలకు విపరీతమైన వ్యత్యాసం ఉందన్నారు. ఈ కారణంగా మెనూను అమలు చేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. అందువలన ప్రస్తుత మార్కెట్ ధరలకు అనుగుణంగా మెనూ సవరణ చేయాలని కోరారు. అంతేకాకుండా ప్రస్తుతం ఉన్న ల్యాప్ టాప్ లు దాదాపు 8 సంవత్సరాల క్రితం సరఫరా చేశారని,వీటిలో చాలా ల్యాప్ టాప్ బ్యాటరీలు చెడిపోయి పనితీరు తగ్గి, సరిగా పనిచేయడం లేదన్నారు. నీ పేరు చేయించినప్పటికీ అదే సమస్య తలెత్తుతుందన్నారు. దీని వలన విద్యార్థుల బయోమెట్రిక్ హాజరును సరియైన సమయంలో నమోదు కాక ఒక నెలలో రెండు, మూడు రోజులు హాజరు కోల్పోతున్నారన్నారు. కాబట్టి కొత్త ల్యాప్ టాప్‌లు, బయోమెట్రిక్ పరికరాలు సరఫరా చేయాలని కోరారు. అదేవిధంగా ఉమ్మడి జిల్లాలో గ్రేడ్-1 వార్డెన్ పదోన్నతులు పది ఖాళీగా ఉన్నాయని, వెంటనే అర్హులైన వార్డెన్లకు పదోన్నతులు కల్పించాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా ప్రతి హాస్టల్‌లో ముగ్గురు వర్కర్లు విధులు నిర్వహించాలని, కానీ ఒకరు లేదా ఇద్దరు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారన్నారు. కావున వెంటనే ఖాళీగా ఉన్న వర్కర్ల పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ హాస్టల్స్ వార్డెన్ల సంఘం నాయకులు పాల్గొన్నారు.

అనంతపురం టిడిపి జిల్లా అధ్యక్ష పదవి ఎవరికి దక్కేను?

- పరిశీలనలో పలువురి పేర్లు - పార్టీ అధ్యక్షుడిదే తుది నిర్ణయం

గడ్డం సుబ్రమణ్యం,

జేఎల్ మురళీధర్,

ఆలం నరస నాయుడు ,

రామలింగారెడ్డి

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 26, (ప్రభాతవార్త)

అనంతపురం టిడిపి జిల్లా అధ్యక్ష పదవి ఎవరికి దక్కుతుంది అన్నది ఉత్కంఠత టిడిపి కార్యకర్తలు, అభిమానుల్లో నెలకొంది. రాష్ట్రస్థాయిలో అన్ని జిల్లాలకు కొత్తగా పార్టీ అధ్యక్షులను నియమిస్తున్నారు. మొన్నటి వరకు అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షులుగా ఉన్న వెంకట శివుడు యాదవ్ స్థానంలో కొత్తవారికి అవకాశం ఇచ్చే పనిలో పార్టీ నేతలు ఉన్నారు. అందులో భాగంగా అనంతపురంలోని బళ్లారి బైపాస్ వద్ద గల ఏం. వి. ఆర్. ఫంక్షన్ హాల్ లో మంగళవారం అనంతపురం పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. పార్లమెంట్ పార్టీ కమిటీల ఏర్పాటు కోసం నియమించిన త్రిసభ్య కమిటీ సభ్యులైన మంత్రి డోలా వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యే అమర్నాథ్‌రెడ్డి, శాప్‌చైర్మన్ అనిమిని రవినాయుడు కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా అనంతపురం పార్లమెంట్ ఎంపీ, ఎమ్మెల్యేలు, రాష్ట్ర కమిటీ నాయకులు, జిల్లా నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన టిడిపి జిల్లా అధ్యక్షులు నియామకం కోసం టిడిపి త్రీ సభ్య కమిటీ నాయకులు పార్టీ నాయకులు, ఇతర ప్రజాప్రతినిధో అభిప్రాయ సేకరణ చేసినట్లు తెలియ వచ్చింది.. ఇందులో భాగంగా పార్టీ జిల్లా అధ్యక్ష పదవి కోసం పలువురు పోటీ పడుతున్నట్లు తెలిసింది. అందులో భాగంగా మిగతా 3 లో...

జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

- జిల్లా ఎస్పీ పి.జగదీష్

- విఘ్నాలు తొలిగి విజయాలు చేకూరాలని ఆకాంక్ష

- వినాయక చవితి వేడుకలు, గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని విజ్ఞప్తి

అనంతపురం, ఆగస్టు 26 ప్రభాతవార్త బ్యూరో

వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని జిల్లా ప్రజలకు ఎస్పీ పి. జగదీష్ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. గణనాథుడి ఆశీస్సులతో జిల్లాలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలషించారు. వినాయక చవితి వేడుకలు, గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగా, ఆనందంగా నిర్వహించుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అవాంఛనీయ ఘటనలకు, అపశృతులకు తావులేకుండా, ప్రజలకు అసౌకర్యం కలగకుండా జరుపుకోవాలని సూచించారు.

మూడేళ్ల కింద పార్టీలోకి వచ్చినవాళ్లు పదవుల కోసం ఆరాటపడుతున్నారు

- నేను, అమర్నాథ్ రెడ్డి లాంటి వాళ్లు 30 ఏళ్లు పార్టీలో ఉన్న ప్రశాంతంగా ఉన్నాం

- సెప్టెంబర్ 6న అనంతలో సూపర్ సిక్స్ సభను విజయవంతం చేస్తాం - మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి

కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

అనంతపురం, ఆగస్టు 26, (ప్రభాతవార్త బ్యూరో)

అనంతపురం ను రాష్ట్రంలో నెంబర్ 1 ఆదాయం వచ్చే రాష్ట్రంగా తీర్చిదిద్దుదాం అని ఆయన వెల్లడించారు. అనంతపురం పార్లమెంటు నియోజకవర్గ సమావేశానికి ఎమ్మెల్యేలు అమర్నాథ్ రెడ్డి,దగ్గుబాటి ప్రసాద్, గుమ్మనురు జయరాం, శ్రావణి, అమిలినేని సురేంద్రబాబు, మాజీ ఎమ్మెల్యే లు జేసీ ప్రభాకర్ రెడ్డి, ప్రభాకర్ చౌదరి తదితరులు హాజరయ్యారు. ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, జేసీ అస్మిత్ రెడ్డి ఈ సమావేశానికి హాజరు కాకపోవడం గమనించదగ్గ విషయం..

టిడిపి జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటు ప్రభుత్వాన్ని, అటు తెలుగుదేశం పార్టీని నడిపే విషయంలో నిరం తరం కష్టపడుతున్నారు.మంత్రి అమరనాథ్ రెడ్డి, తన తో పాటు చాల మంది ముప్పై ఏళ్ళు పార్టీలో ఉన్నా ప్రశాంతంగా పార్టీలో ఉన్నాం. మూడేళ్ల కిందట పార్టీలోకి వచ్చిన వాళ్ళు పదవుల కోసం ఆరాట పడుతున్నారు అని రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్ అభిప్రాయపడ్డారు. పార్టీ కోసం కార్యకర్తలు, నాయకులు నిరంతరం పనిచేస్తే పార్టీలో తప్పక గుర్తింపు వస్తుందని ఆయన వెల్లడించారు.అనంతపురంలోని బళ్లారి బైపాస్ వద్ద గల ఎం వై ఆర్ ఫంక్షన్ హాల్ లో అనంతపురం పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశం మంగళవారం జరిగింది. పార్లమెంట్ పార్టీ కమిటీల ఏర్పాటు కోసం నియమించిన త్రిసభ్య కమిటీ సభ్యులైన మంత్రి డోలా వీరాంజనేయ స్వామి , ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి , శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు తో మంత్రి పయ్యావుల కేశవ్ తోపాటు అనంతపురం పార్లమెంట్ ఎంపీ, ఎమ్మెల్యేలు, రాష్ట్ర కమిటీ నాయకులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని, భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ కూడా విజయవంతం అయ్యేందుకు ఆలోచన చేస్తున్నారని,.మూడేళ్ళ లో అనంతపురం జిల్లా జిల్లా రూపు రేఖలు మారనున్నాయి అన్నారు. ప్రాధాన్యత క్రమం లో ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేస్తాం.సూపర్ సిక్స్, సూపర్ హిట్ పేరుతో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అనంత లో సభ జరగనుంది.వచ్చే నెల 6న జరిగే సభను అందరూ విజయవంతం చేయాలని మంత్రి పయ్యావుల కేశవ్ కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. కడప లో మహానాడు ఘనంగా నిర్వహించాం. అనంత లో సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమం నిర్వహించాలని సీఎం చెప్పారు అని,అందరూ పాల్గొని విజయ వంతం చేద్దాం ఆయన పిలుపునిచ్చారు. సభలోమంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ సంస్థాగత ఎన్నికల్లో అందరం కలిసి ఏకాభిప్రాయం తో ముందుకి వెళదాం..పార్టీ లో సీఎం చంద్రబాబు, యువనేత లోకేష్ వినూత్న మార్పులు తీసుకువచ్చారు అని ఆయన వెల్లడించారు. గతం లో లేని విధంగా కష్టపడి పనిచేసిన వారికి మరిన్ని పదవులు రాబోతున్నాయి ఆయన అభిప్రాయపడ్డారు.కడప లో మహానాడు సక్సెస్ అయింది.పక్కనే ఉన్న అనంతపురం లో అంతకు రెట్టించిన ఉత్సాహం తో సెప్టెంబర్ 6న అనంతపురంలో జరిగే సభ ను విజయవంతం చేయాలని ఆయన కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. సంక్షేమ పథకాలు గతం లో కంటే మిన్నగా చేస్తున్నాం.వచ్చే నెల 5న డీఎస్ సీ అభ్యర్థులు ఉద్యోగం లో చేరుతున్నారు.

మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం వైద్యం ఆగస్టు 26 ప్రభాతవార్త

మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం అనంతపురం నగరంలోని రాంనగర్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపిపిసిబి) ప్రాంతీయ కార్యాలయం సమీపంలో మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం అంటూ నిర్వహించిన పర్యావరణ అనుకూల వినాయక చవితి అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ఉచితంగా మట్టి వినాయకులను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రజలు మట్టి గణేష్ విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలని మరియు ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను నివారించాలని కోరారు. ఎందుకంటే అవి నీటి వనరులను కలుషితం చేస్తాయని, పర్యావరణ పరిరక్షణలో వ్యక్తుల పాత్రను కూడా వివరించారు. ప్రజలకు అవగాహన కల్పించడానికి మట్టి గణేష్ విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడంలో ఏపిపిసిబి చొరవను అభినందించారు. ఏపిపిసిబి పర్యావరణ ఇంజనీర్ బివై.ముని ప్రసాద్ మాట్లాడుతూ రామ్ నగర్ లోని ఏపిపిసిబి ప్రాంతీయ కార్యాలయం సమీపంలో స్టాల్ ఏర్పాటు చేసిందని మరియు ప్రజలకు అవగాహన కల్పించడానికి ఏపిపిసిబి సుమారు 3,000 మట్టి గణేష్ విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా కోఆర్డినేటర్ ఆనంద భాస్కర్ రెడ్డి, తహసీల్దార్ హరికుమార్, ఏపిపిసిబి అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్

కీర దోసకాయ పంటను పరిశీలించిన జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

కృత్రిమ సాంకేతిక నైపుణ్యం ను రైతులు వినియోగించుకోవాలని సూచన

తనకల్లు, ఆగస్టు 26, (ప్రభాతవార్త)

శ్రీ సత్యసాయి జిల్లా తనకల్లు మండ్నల సి. ఆర్ .పల్లె గ్రామం లోని ఉద్యాన శాఖ, సెర్ప్ ద్వారా నిర్మించబడిన షేడ్ నెట్(రక్షిత వ్యవస్థాయ) లో కీర దోస పంటను శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ టీ.ఎస్ .చేతన్ మంగళవారం సందర్శించి తక్కువ విస్తీర్ణంలో అధిక దిగుబడి పొందవచ్చని రైతులకు సూచించారు. అధునాతన కృత్రిమ సాంకేతిక నైపుణ్యాన్ని అభివృద్ధి చేసి ఉష్ణోగ్రత , గాలిలో తేమను రోజు పరిశీలించి ఐఓటి ద్వారా రైతులకు అందించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సంబంధిత అధికారులకు సలహాలు ఇచ్చారు. ఉద్యాన శాఖ సమగ్ర ఉద్యాన అభివృద్ధి మిషన్ , ఆర్. కే .వి .వై రాయితీతో నిర్మించిన చౌడేశ్వరి ఎఫ్ పి ఓ కలెక్షన్ సెంటర్ , సోలార్ కోల్డ్ రూమ్ ని జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా స ఎఫ్ .బి .ఓ ద్వారా మార్కెటింగ్ అభివృద్ధి చేసి ఇక్కడ పండిన కూరగాయలను ఎగుమతి చేయాలనీ , అందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. చౌడేశ్వరి ఎఫ్ పి ఓ ఇన్పుట్ ఔట్లెట్ కూడా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సందర్శించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, డి. ర్. డి. ఏ పీడీ నర్సయ్య,డి. పి.ఏం.మండల ఉద్యాన అధికారి లావణ్య, ఎఫ్.పి. ఓ సభ్యులు, రైతులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

కీరదోస పంటను సందర్శించి తక్కువ విస్తీర్ణంలో అధిక దిగుబడి పొందవచ్చని రైతులకు సూచిస్తున్న కలెక్టర్ టీ.ఎస్ .చేతన్ దృశ్యాలు

02ATP27_02ATP27.qxd 26-08-2025 PM 10:47 Page 1

ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు

సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పి రత్న

హిందూపురం టౌన్ ఆగస్టు 26 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలో గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న సూచించారు. మంగళవారం పట్టణంలోని పరిగి రోడ్డులో ఉన్న ఓ కళ్యాణ మండపంలో హిందూపురం డిఎస్పి మహేష్ తో కలిసి జిల్లా ఎస్పీ గణేష్ ఉత్సవ కమిటీల నిర్వహకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలే ఈసారి గణేష్ ఉత్సవాలను మరింత జాగ్రత్తగా మట్టి శ్రద్ధలతో నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు. హైదరాబాద్ తర్వాత అంత ఘనంగా గణేష్ వేడుకలు నిర్వహించే సాంప్రదాయం హిందూపురంలో ఉందన్నారు. గత ఏడాది హిందూపురంలో జరిగిన చిన్న చిన్న సంఘటనలను దృష్టిలో ఉంచుకొని ఈ ఏడాది అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కొత్త ట్రెండు సెట్ చేయాలని అన్నారు. గణేష్ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలో చోటు చేసుకోకుండా ముందస్తుగా రాష్ట్రవ్యాప్తంగా డీజీపీ కార్యాలయం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నారని తెలిపారు. పట్టణంలో ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని వినాయక మండపాల వద్ద నిర్వాహకులు తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ సమావేశంలో హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్, బిజెపి నాయకుడు రమేష్ రెడ్డి, సిఐలు కరీం, రాజగోపాల్ నాయుడు, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నాయకుల సంబరాలు

ఎన్టీఆర్ విగ్రహం వద్ద సంబరాలు చేసుకుంటున్న టిడిపి నాయకులు

హిందూపురం ఆగస్టు 26 ప్రభాతవార్త

హిందూపురం ఎమ్మెల్యే, సినీ కథానాయకుడు నందమూరి బాలకృష్ణ పేరు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ యూకే లో స్థానం తక్కిన సందర్భంగా హిందూపురం పట్టణంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్, టిడిపి జిల్లా అధ్యక్షుడు వడ్డే అంజనప్పలు మాట్లాడుతూ సినీరంగం, రాజకీయం, సేవా మార్గంలో రాణిస్తున్న నందమూరి బాలకృష్ణ పేరు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చేర్చడం శుభపరిణామమని అన్నారు. నందమూరి బాలకృష్ణ సినీ రంగంలో మిగతా వారికి ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వినాయక విగ్రహ ఏర్పాటుకు 50 వేలు విరాళం

హిందూపురం టౌన్ ఆగస్టు 26 ప్రభాతవార్త

మంగేష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

హిందూపురం పట్టణంలోని శ్రీకంఠపురం 8వ వార్డులో ఏర్పాటు చేయనున్న గణేష్ విగ్రహానికి హిందూపురం పట్టణ తెలుగు దేశం పార్టీ నాయకుడు మంగేష్ మంగళవారం 50 వేల రూపాయలను విరాళంగా నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు మంగేష్ ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

ముగ్గురు పేకాట రాయుళ్లు అరెస్ట్

వారి నుండి 13300 నగదు స్వాధీనం... ఎస్సై నరేంద్ర కుమార్

బ్రహ్మ సముద్రం. ఆగస్టు 26. ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండల కేంద్రం నందు పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకొని , వారి వద్ద నుండి 13300 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై నరేంద్ర కుమార్ తెలిపారు. ఎస్సై నరేంద్ర కుమార్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ జగదీష్, రూరల్ సీఐ నీలకంటేశ్వర్,ఆదేశాల మేరకు మంగళవారం పేకాట ఆడుతున్న స్థావరాలను తనిఖీ చేయగా బ్రహ్మసముద్రం చివారిలో వడ్డే శ్రీనివాసులు, తిమ్మారెడ్డి, బ్రహ్మయ్య పేకాట ఆడుతుండగా వీరిని పట్టుకొని, వీరి వద్ద 13300 నగదును స్వాధీనం చేసుకొని వీరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేంద్ర కుమార్ తెలిపారు.

అనాథ పిల్లల కోసం స్పందించి సాయం అందించు .. ఏటిఎల్ వెంకటేశులు

కనేకల్లో ఆగస్టు 26 ప్రభాతవార్త

హుండీలను పంపిణీ చేస్తున్న ఆర్డిటి ఏటీఎల్

అనాథ పిల్లలకు సాయం అందించడం ఒక గొప్ప వరమని మన అదృష్టమని ఆర్డిటి ఏటీఎల్ వెంకటేశులు అన్నారు. కనేకల్లు మండల పరిధి లోని మేజర్ గ్రామ పంచాయతీ యెర్రగుంట గ్రామంలో అంబేద్కర్ దళిత కాలనీ యందు పాఠశాలలో స్పందించు సాయమందించు కార్య క్రమంలో భాగంగా సేవా హుండీ పంపిణీ కార్య క్రమాన్ని ఆర్డిటి సంస్థ ఏటీఎల్ వెంకటేశులు,సివో,హనుమంత రాయుడు.గ్రామ సర్పంచ్ వన్నూరమ్మ ఆధ్వర్యం లో సేవా హుండీ లను సంఘ సభ్యులందరికీ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏటిఎల్ వెంకటేనులు మాట్లాడుతూ మానవసేవయే మాధవ సేవ అని హుండీ ద్వారా కొంత పొదుపు చేసుకొని సంవత్సరానికి ఒకసారి ఫాదర్ ఫెర్రర్ జయంతి రోజున తమవంతు చందాగా అనాథ పిల్లల చదువుల కోసం సహాయం చేయాలని చెప్పారు. సంస్థ చేసే అభివృద్ధి కార్యక్రమాలో ప్రజలు కూడా బాగస్వాములు కావాలని అన్నారు.ఈ కార్యమంలో సీడీసీ మెంబర్లు,మహిళలు,యువకులు, నెట్ వర్క్ లీడర్లు ,గ్రూపు లీడర్లు మరియు యువకులు పాల్గొన్నారు.

కౌన్సిలర్ ను పరామర్శించిన కె.వి.ఆర్

నాగేంద్రబాబుతో మాట్లాడుతున్న కొండూరు వేణు

హిందూపురం ఆగస్టు 26 ప్రభాతవార్త

పట్టణంలో 24వ వార్డు వైసిపి మునిసిపల్ కౌన్సిలర్ ఆడిటర్ నాగేంద్ర బాబు తండ్రి నారాయణ స్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నేపథ్యంలో నియోజకవర్గ సీనియర్ నేత కొండూరు వేణుగోపాల్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. పెద్దిరెడ్డిపల్లి గ్రామంలోని నాగేంద్ర నివాసానికి కొండూరు వేణు వెళ్లారు. మృతి సమయంలో అందుబాటులో లేని కారణంగా అంత్యక్రియలకు హాజరుకాలేకపోయానని ఆయన సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైసిపి మాజీ పట్టణ అధ్యక్షుడు సీసీసీ సాదిక్, మాజీ కౌన్సిలర్ నాగభూషణ రెడ్డి, నరసింహా రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, నవీన్ రావణ్, రాజేష్ యాదవ్, వాల్మీకి రాజు, సంతోష్ రెడ్డి ఉన్నారు.

మట్టి వినాయక ప్రతిమలను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

- సన్ రైజర్స్ పాఠశాలలో ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలు, మొక్కలు పంపిణీ - కరస్పాండెంట్ మారెన్న అభినందించిన తహసిల్దార్ అనిల్ కుమార్

మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

బెలుగుప్ప, ఆగస్టు 26 ప్రభాతవార్త

మట్టి వినాయక ప్రతిమలను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం.. అంటూ సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం యాజమాన్యం ప్రజలకు అవగాహన కల్పించడం అభినందనీయమని తహసిల్దార్ అనిల్ కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన బెళుగుప్పలోని సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం పాఠశాల కరస్పాండెంట్ మారెన్న ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక ప్రతిమలతో పాటు మొక్కలను ఉచితంగా ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహసిల్దార్ అనిల్ కుమార్, విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు, పర్వతన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ..బెళుగుప్పలో సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యం గత 10 సంవత్సరాలుగా వినాయక చవితి సందర్భంగా ప్రజలకు మట్టి వినాయక ప్రతిమలతో పాటు ఒక మొక్కను ఉచితంగా అందజేయడం అభినందనీయమన్నారు. పర్యావరణం పరిరక్షణకు అవగాహనకు కృషిచేస్తున్న స్కూల్ యాజమాన్యం ను అభినందించారు. సన్‌రైజ్‌స్కూల్ యాజమాన్యం ఐదుఆరు సంవత్సరాల క్రితం ఇచ్చిన మొక్కలు నేడు వాటి ఫలాలను (జామ, సపోటా, సీతాఫలం, నేరేడు,వెలగ) ప్రజలు అనుభవిస్తున్నారంటే ఎంతగొప్పతనమో తెలుసుకోవచ్చునన్నారు. అలాగే విద్యార్థులకు పండుగలు సాంప్రదాయాల గురించి వివరించారు. అనంతరం తహసిల్దార్ అనిల్ కుమార్, కరస్పాండెంట్ మారెన్న, విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు, పర్వతన్న చేతుల మీదుగా 350 మట్టి వినాయక ప్రతిమలను, 500 మొక్కలను, ప్రజలకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్, కరెస్పాండంట్ మారెన్న, విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు, పర్వతన్న, పాఠశాల డైరెక్టర్లు నాగభూషణ, తిప్పేస్వామి, ఉపాధ్యాయ బృందం సంధ్య, భారతి, శైలజ, రషీద, నాగవేణి, మమత, నవీన, శిరీష, అంజలి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా గౌరసంద్రం మారెమ్మ దేవి ఉత్సవాలు

బెలుగుప్ప, ఆగస్టు 26 ప్రభాతవార్త

మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా గౌరసంద్రం మారెమ్మ దేవి ఉత్సవాలు ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. ఉదయాన్నే శివాలయానికి వెళ్లి అక్కడ గంగమ్మను మేళ తాళాలతో తీసుకెళ్లి అమ్మవారికి అభిషేకించి, అమ్మవారిని ప్రత్యేక అలంకరణలతో పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారికి పోతులింగేశ్వర స్వామి నుంచి వడి బియ్యం తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు. అందులో భాగంగా అమ్మవారిని పుర వీధుల గుండా ఊరేగించారు. భక్తులు కూడా అధిక సంఖ్యలో

అమ్మవారిని ఊరేగిస్తున్న దృశ్యం

పాల్గొని భక్తి శ్రద్ధలతో అమ్మవారి మొక్కులను తీర్చుకున్నానరు. అనంతరం వచ్చిన భక్తాదులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారికి భక్తాదులు కానుకలను సమర్పించారు. రాత్రికి భజన మండలి వారిచే భజన కార్యక్రమం ఏర్పాటు చేస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

మండల పరిధిలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు

-ముందస్తు జాగ్రత్తగా కేజీబీవీ స్కూల్ నందు ఆరోగ్య పరిక్షలు

బెలుగుప్ప, ఆగస్టు 26 ప్రభాతవార్త

గొంతు నొప్పి, దగ్గు, జలుబు, జ్వరం తదితర రోగాల నుండి ముందస్తు జాగ్రత్తగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మంగళవారం పంచాయతీ ఆఫీస్‌లో ఉచిత వైద్య శిబిరము ఏర్పాటు చేశారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కార్తీ కుమార్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ రిషికేష్ జ్వరాలకు సంబంధించి దగ్గు, జలుబు ఈ సీజన్లో వస్తాయని ప్రతి ఒక్కరూ పరసాల పరిశుభ్రతను పాటించాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ప్రజలందరికీ తెలియజేయడం జరిగినది. జ్వర కేసులకు చికిత్స చేసి ప్రజలందరికీ మందులు పంపిణీ చేశారు. దూర కేసులకు సంబంధించి రక్తనములను సేకరించి దోమలపై అవగాహన కల్పించి ఫ్రైడే ఫ్రైడే ప్రాముఖ్యతను వివరించారు. వర్షాలు ఎక్కువ పడినందున గ్రామంలో అక్కడక్కడ నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని, నిల్వ ఉన్నచోట వేస్ట్ ఆయిల్ కిరోసిన్ లాంటి ఆయిల్ బాల్స్ వేయాలని, దోమలు నివారించడానికి దోమతెరలు వాడాలని సాయంత్రం పూట వేపాకు పొగ వంటి నివారణ చర్యలు ప్రజలందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కార్తీక్ రెడ్డి, డాక్టర్ రిషికేష్ సూపర్వైజర్ వెంకటరమణ, జై విజయ్ కుమార్, సిహెచ్ఓ పద్మావతి, పిహెచ్ఎం సరోజ, ఏఎన్ఎం రాధమ్మ, భారతి పంచాయతీ సెక్రెటరీ శివరంజని, హెల్త్ అసిస్టెంట్ గోవిందరాజులు, రామాంజనేయులు ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

గోరంట్ల వద్ద హైవే పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్

గోరంట్ల, ఆగస్టు 26 ప్రభాతవార్త

పనులను పర్యవేక్షిస్తున్న కలెక్టర్

పుట్టపర్తి - గోరంట్ల మధ్య జరుగుతున్న జాతీయ రహదారి పనుల పురోగతిని మంగళవారం జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జాతీయ రహదారి డిఈ గిడ్డయ్య, జెఇ కావ్య, కాంట్రాక్టర్ భాస్కర్‌రెడ్డి వున్నారు. ఇందులో భాగంగా గోరంట్ల పట్టణ సమీపంలోని గుమ్మయ్యగారిపల్లి క్రాస్ సమీపంలో జరుగుతున్న రహదారి నిర్మాణ పనులను ఆయన పర్యవేక్షిస్తూ నిర్మాణ పనులు వేగం పెరగాలని నాణ్యతలో రాజీ పడే ప్రసక్తే లేదని ఇటు అధికారులకు అటు కాంట్రాక్టర్‌కు కలెక్టర్ సూచించారు. అలాగే పుట్టపర్తి మండలంలోని గువ్వలగుట్లపల్లి గ్రామం వద్ద జరుగుతున్న పనులను సైతం కలెక్టర్ పరిశీలించారు.

ప్రేమ వ్యవహారం తెచ్చిన తంటా... వ్యక్తి ఉరికి కారణమైందా

- మల్లాపల్లి పోస్ట్‌మ్యాన్‌పై గోరంట్ల పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు

- చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న బూగానపల్లి వాసి

గోరంట్ల, ఆగస్టు 26 ప్రభాతవార్త

ఆత్మహత్య చేసుకున్న లక్ష్మీనరసప్ప (ఫైల్‌ఫోటో)

అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న అమ్మాయి ప్రేమ వ్యవహారంలో పడిందని మాయమాటలు చెప్పి ప్రేమలో దింపుకొన్నా డని, ప్రేమికుడ్ని ప్రశ్నిస్తే అవమానపరచాడని మనస్థాపం చెందిన ఆ వ్యక్తి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘట నపై గోరంట్ల పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సంఘటన గోరంట్ల మండలం లోని మల్లాపల్లి పంచాయతీ పరిధిలోని బూగానపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఈ సంఘటనలో ఆ గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త గొల్ల లక్ష్మీనరసప్ప (45) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి భార్య రత్నమ్మతోపాటు పిల్లలు జగన్నాథ్, ప్రశాంత్‌లు వున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు వున్నాయి. మృతుడు గొల్ల లక్ష్మీనరసప్ప రైతుగా పంటలు సాగు చేసుకుంటూ మరోవైపు తెలుగుదేశం పార్టీ సానుభూతిపరునిగా కొనసాగుతున్నాడని, ప్రేమలో పడ్డ మృతుని అన్న కుమార్తె తల్లిదండ్రులు ఇతర ప్రాంతాల్లో స్థిరపడినప్పటికీ ఆ అమ్మాయిని దగ్గర పెట్టుకుని ఆమె యోగ క్షేమాలు చూసుకుంటూ పోషించుకుంటున్నారని ఈ నేపథ్యంలో మృతుని అన్న కుమార్తెను గత మూడు రోజుల క్రితం మల్లాపల్లి గ్రామానికి చెందిన పోస్ట్‌మ్యాన్ బోయ మనోహర్ అనే వ్యక్తి ప్రేమించానని చెప్పడంతో మృతుడు మందలించిన సందర్భంలో మృతుడు ఆత్మహత్య చేసుకునే విధంగా ప్రేరేపించే మాటలతో బెదిరించాడని అందుకు మనస్థాపం చెందిన మృతుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మనోహర్‌పై 306 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుకొండకు తరలించి కేసు విచారణ చేపడుతున్నట్లు వారు తెలిపారు.

జాతీయ లోక్‌అదాలత్ జయప్రదం చేయాలి

గుత్తి, ఆగస్టు 26 ప్రభాతవార్త

జడ్జి మాట్లాడుతున్న దృశ్యం

కక్షిదారుల సౌకర్యార్థం నిర్వహించనున్న జాతీయ లోక్‌అదాలత్‌ను జయప్రదం చేసేందుకు కృషి చేయాలని సీనియర్ సివిల్ జడ్జి కాశీనాథ చారి పేర్కొన్నారు. మంగళవారం గుత్తి బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఎడిజె సాధుబాబు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల మేరకు వచ్చే నెల 13న జాతీయ లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నామన్నారు. రాజీకా దగ్గ సివిల్, క్రిమినల్, మెయింటెన్స్, ఎంవిఇ, పిఎల్‌సి కేసులను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షుడు రత్నం, ఏజిపి ఫక్రుబాష, సీనియర్ న్యాయవాదులు మనోహర్, రామ్‌గోపాల్, ఇస్మాయిల్, శ్రీనివాసులు, రసూల్, శ్రీకాంత్‌రెడ్డి, నవీన్, జయరాంరెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిరూపిస్తే రాజకీయం వదిలేస్తా..!

-భూకబ్జాలు, ఆక్రమణలు మీకే బాగా తెలుసు

-టిడిపి నాయకులు నాగరాజుయాదవ్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు నాగరాజు యాదవ్

చిలమత్తూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త

మండలంలో తాను ఏదైనా భూకబ్జాలకు పాల్పడి వుంటే వాటిని నిరూపిస్తే తాను రాజకీయం వదిలేస్తానని టిడిపి నాయకులు నాగరాజుయాదవ్ వైసిపి నాయకులకు సవాల్ విసిరారు. టిడిపి నాయకులు వైసిపి నాయకుల మధ్య గత కొన్ని రోజులుగా జరుగుతున్న కోల్డ్‌వార్‌కు సంబంధించి మంగళవారం వరుస ప్రెస్‌మీట్లకు దారి తీసింది. ఈ సందర్భంగా టిడిపి నాయకుడు నాగరాజుయాదవ్ మాట్లాడుతూ భూకబ్జాలు, భూ ఆక్రమణలు, బెదిరింపులు వంటి చర్యలు వైసిపి నాయకులకే బాగా తెలుసని తామునప్రజల పక్షాన ఏళ్ల తరబడి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామే తప్పా ఏనాడు కబ్జాలకు తెర లేపలేదని, భూకబ్జాలు, ఆక్రమణలు చేశానని చెబుతున్న వైసిపి ఆరోపణలను ఆయన తిప్పికొడుతూ నడిరోడ్డులో నిలబడతా రండి నా వద్ద రిజిస్టర్లు అయిన దస్తావేజులను చూపిస్తా కష్టార్జితంతో ఆస్తులను కొనుగోలు చేశానే తప్పా ప్రజలను ఇబ్బంది పెట్టిగానీ, మరోరకంగా కుచ్చుటోపి పెట్టిగానీ ఆస్తులను సంపాదించలేదని వైసిపి నాయకుల వ్యాఖ్యలను ఖండించారు. వాస్తవానికి బైరేకుంటలో వున్న కళాశాల భూమి ఎకరం ఎవరు కబ్జా చేశారో మీ పార్టీ వారికే తెలుసని సూటిగా ప్రశ్నించారు. దొంగ పట్టాలు, నకిలీ దస్తావేజులు సృష్టించాల్సిన అవసరం తనకులేదని చట్టబద్ధంగా ఆస్తుల రిజిస్ట్రేషన్లు జరిగాయని వైసిపి నాయకులు ఈ విషయాన్ని గమనించాల్సిన అవసరం వుందని స్పష్టం చేశారు. ఆరోపణలు చేస్తున్న నాయకులకు సవాల్ విసురుతూ రోడ్డుపై చర్చకు సిద్ధమా అని సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాసులు, టిడిపి నాయకులు లక్ష్మీనారాయణయాదవ్, గౌరీశంకర్, అంజనప్ప, చంద్ర, బాబురెడ్డి, కృష్ణమూర్తి, విశ్వనాథరెడ్డి, నారాయణస్వామి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాలను విజయవంతం చేద్దాం..!

-సమన్వయ సమావేశంలో తహశీల్దార్, ఎంపీడీవో, సీఐ

-నిమజ్జన ప్రదేశాల్లో క్రేన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయం

సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా

ఉరవకొండ, ఆగస్టు 26 ప్రభాతవార్త

ఈనెల 27వ తేదీ నుండి ప్రారంభమయ్యే వినాయక చవితి పండుగ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ప్రశాంతంగా జరిగేలా సమన్వయంతో పనిచేద్దామని తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్, యుపీఎస్ సీఐ బి.మహానంది పిలుపునిచ్చారు. పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం వినాయక చవితి పండుగపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా విద్యుత్, అగ్నిమాపకశాఖలు నిఘా ఉంచాలన్నారు. మండల వ్యాప్తంగా వినాయక నిమజ్జనాలు 3, 5వ రోజు అధికంగా జరుగనున్నాయని మిగిలిన వినాయకులను 7, 9వ రోజు నిమజ్జనానికి తరలించనున్నారన్నారు. విగ్రహాలను చిన్నముష్టూరు గ్రామ సమీపంలోని హంద్రీనీవా ప్రధాన కాలువ, నింబగల్లు, మోపిడి గ్రామాలవద్ద హెచ్ఎల్‌సీ కాలువలు, పెన్నహోబిళంలోని యేటి గంగమ్మ నీటి పరివాహక ప్రాంతాల్లో జరుగనున్నందున ఎక్కువగా విగ్రహాలు వచ్చే ప్రదేశాల్లో క్రేన్లను ఏర్పాటు చేద్దామన్నారు. నిమజ్జనానికి విగ్రహాల ఊరేగింపుల్లో అవాంఛనీయ ఘటనలు జరుగకుండాచూసి జాతీయరహదారిలో ట్రాఫిక్‌జామ్ ఏర్పడకుండా చూడాల్సిన అవసరముందన్నారు. నిమజ్జనం తరువాత అందరూ సురక్షితంగా స్వస్థలకు చేరేలా గైడ్ చేయడం తప్పనిసరన్నారు. ఈ సమావేశంలో పీఎస్ఐ అమీర్‌ఖాన్, దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ కె.రాణి, మేజర్ పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్, ఆర్ఐ టి.రామకృష్ణ, అగ్నిమాపక, విద్యుత్ శాఖల అధికారులు, వీఆర్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గౌరమ్మ వేడుకలు

అగళి, ఆగస్టు 26 ప్రభాతవార్త

అగళి మండలంలో గౌరమ్మ దేవి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గౌరమ్మదేవతలను వివిధ రూపాల్లో రంగురంగుల పుష్పాలతో అలంకరించి మహిళలు పూజించారు. గౌరమ్మ వేడుకలను బుధవారం వాడవాడలా గణపతి విగ్రహాలను ఏర్పాటు చేయడానికి మండపాలను ఏర్పాటు చేసుకున్నారు.

గుత్తిలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

గుత్తి, ఆగస్టు 26 ప్రభాతవార్త

శ్రీకృష్ణుని విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలో మంగళవారం త్రైత సిద్ధాంత ప్రబోధా సేవా సమితి, ఇందూజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గత 11 రోజులుగా జరుగుతున్న కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా ముగిశాయి. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై శ్రీకృష్ణుని ప్రతిమను పురవీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా భగవద్గీత శ్లోకాలను పారాయణం చేశారు. అనంతరం నాగులకట్ట దగ్గర నుండి, గాంధీ చౌక్, రాజీవ్ సర్కిల్, ఆర్టీసి బస్టాండ్, ఎన్టీఆర్ సర్కిల్, కోట ఎల్లమ్మ గుడి, సాయిబాబా గుడి మీదుగా దాదాపు 5కిలోమీటర్ల మేర ర్యాలీ కొనసాగింది. ఈకార్యక్రమంలో అధ్యక్షుడు రవికుమార్, సూర్యనారాయణరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఓబులేసు, నాగరాజు, బ్రహ్మయ్య, రమేష్,రామకృష్ణ, చంద్రశేఖర్,వహి,మునేశ్వరి, నారాయణమ్మ, చందు, శ్రీదేవి, పెద్దసంఖ్యలో ఉమ్మడి జిల్లాల భక్తులు పాల్గొన్నారు.

లాలేపల్లిలో చేనేత కార్మికుడు ఆత్మహత్య

చిలమత్తూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త

చిలమత్తూరు మండలం లాలేపల్లి సమీపంలో సోమశేఖర్‌రెడ్డి (38) అనే చేనేత కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు లాలేపల్లికి చెందిన సోమశేఖర్‌రెడ్డి అప్పుల భారంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. ఈ నేపథ్యంలో చెట్టుకు ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

భూకబ్జాలు, ఆక్రమణలు చేయలేదా..?

-టేకులోడు సెజ్‌లో జరుగుతున్నది అందరికీ తెలుసు !

-పార్టీలు మారి ఆదాయం కోసం మరిగి

-ప్రెస్‌మీట్‌లో వైసిపి ఎంపిపి పురుషోత్తంరెడ్డి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి పురుషోత్తంరెడ్డి

చిలమత్తూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త

మండలంలో భూకబ్జాలు, భూఆక్రమణలకు తెలుగుదేశం పార్టీ నాయకుడు నాగరాజుయాదవ్ పాల్పడలేదా అంటూ వైసిపి ఎంపిపి పురుషోత్తంరెడ్డి ఫైర్ అయ్యారు. తనపై అనవసరంగా దాడి చేయించి ప్రజల్లో భయభ్రాంతులు కలిగేలా టేకులోడు సెజ్ విషయం మా నోటి నుండి వస్తే అసలైన నిజాలు బహిర్గమవుతాయన్నదే అజెండాగా దాడికి పాల్పడడం ముఖ్యకారణంగా ఎంపిపి టిడిపి నాయకులపై తన ఆవేదనను వ్యక్

సీనియర్ స్టేట్ ప్రాబబుల్స్‌కు ముగ్గురు ఎంపిక

అనంతపురం సిటీ, ఆగస్టు 26 ప్రభాతవార్త

విజయనగరంలో జరగనున్న మల్టీ డే మ్యాచ్‌ల కోసం జిల్లా నుంచి ముగ్గురు సీనియర్ క్రీడా కారులు స్టేట్ ప్రాబబుల్స్‌కు ఎంపికైనట్లు ఏడిసిఏ కార్యదర్శి భీమ లింగారెడ్డి పేర్కొన్నారు. విజయనగరంలో ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 నుంచి జరగనున్న ఆంధ్రసీనియర్ మెన్ మల్టీ డే స్టేట్ ప్రాబబుల్స్‌కు జిల్లా నుంచి వినయ్‌కుమార్, ఎంకె.దత్తారెడ్డి, ప్రదీప్‌రెడ్డిలు ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారిని ఆయన అభినందించారు.

మహిళా సమానత్వ దినోత్సవ కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త

అనంతపురము ఆర్ట్స్ కళాశాలలో ప్రధానాచార్యులు డాక్టర్ పద్మశ్రీ అధ్యక్షతన మహిళా సాధికారత విభాగం సమన్వయకర్త డాక్టర్ బృంద ఆధ్వర్యంలో మహిళా సమానత్వ దినోత్సవం నిర్వహించారు. సృష్టిలో స్త్రీ పురుషులు సమానమేనని 1920 సంవత్సరం నుండి సమాన హక్కుల కోసం పోరాటం జరిపితే 1973 లో అమలు పరిచారని వక్తలు పేర్కొన్నారు. తర్వాత సమన్వయకర్త డాక్టర్ బృంద మహిళలందరితో సమానత్వ ప్రతిజ్ఞను చేయించారు. కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతరులందరూ పాల్గొన్నారు.

మహిళా సమానత్వ కార్యక్రమంలో మహిళలు

నేషనల్ స్పోర్ట్స్‌అండ్ కల్చరల్ సెల్ రాష్ట్ర అధ్యక్షునిగా ఎం.బి.మహేష్‌బాబు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా వాసి ఎం.బి.మహేష్‌బాబు నిర్వహిస్తున్న సేవలను గుర్తించి నేషనల్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెల్ రాష్ట్ర అధ్యక్షునిగా నియమించారు. ఈ సందర్భంగా నరేంద్రమోడీ విచారమంచ్ నియమితులైన జాతీయ నేషనల్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెల్ నేషనల్ ప్రెసిడెంట్ మహేష్‌బాబుని రాష్ట్ర అధ్యక్షునిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంలో స్పోర్ట్స్ అండ్ కల్చర్ మీద తన విధులను నిష్పక్షపాతంగా నిర్వహిస్తానని నేషనల్ అధ్యక్షులు నిర్మల్‌కి అలాగే నేషనల్ సెక్రెటరీ సుప్రజాకి ధన్యవాదాలు తెలిపారు.

ఎం.బి.మహేష్‌బాబు

ఆకస్మికంగా ఫర్టిలైజర్ షాపులు తనిఖీ చేసిన ఇంచార్జి తహసీల్దార్

కూడేరు, ఆగస్టు 26 ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రంలో ఉన్న ఎరువులు, మందులు దుకాణాలను మంగళవారం తహసీల్దార్ మహబూబ్ బాషా అకస్మికంగా తనిఖీ చేపట్టారు.

జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు మండల ఇంచార్జ్ తహసీల్దార్, మండల వ్యయసాయ అధికారి శుభకర్ కలిసి శ్రీలక్ష్మినరసింహఫర్టిలైజర్, శ్రీ శ్రీనివాస ఫర్టిలైజర్ షాప్‌లను ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ పిఓఎస్ మెషిన్ ఆన్లైన్‌కు వారికి వచ్చిన ఇన్వాయిస్‌లను పరిశీలించారు. ఎరువులు కొరత ఉన్నట్లు రైతులకు లేనిపోని అపోహలు సృష్టించవద్దని ఎరువుల దుకాణాల యాజమాన్యాన్ని హెచ్చరించారు.

ఎరువుల దుకాణాలను పరిశీలిస్తున్న తాసిల్దార్, మండల వ్యవసాయ అధికారి

శ్రీఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

యల్లనూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కోటవీధిలో వెలసిన శ్రీఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అర్చకులు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు భక్తులు స్వామివారికి ఆకుపూజలు చేయించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించిన దృశ్యం

మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

మట్టి గణపతి విగ్రహాలతో విద్యార్థులు

విద్యార్థినులకు బహుమతులు ప్రదానం చేస్తున్న విశ్వనాథ్

యాడికి, ఆగస్టు 26 ప్రభాతవార్త

స్థానిక విజన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో "మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం" అనే నినాదంతో మంగళవారం మట్టి వినాయకుల తయారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చాలామంది విద్యార్థులు పాల్గొని మట్టి గణపతిని తయారు చేయడం జరిగింది. పర్యావరణానికి ఇబ్బంది కలగకుండా పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యతతో మెలగాలని విద్యార్థులు ఈ పోటీల్లో మట్టి గణపతి తయారు చేసి అందరి దృష్టిని ఆకర్షించారు. కేవలం మట్టి పసుపు, గోధుమ పిండిని ఉపయోగించి ఎటువంటి రసాయనాలు ఉపయోగించకుండా గణపతిని తయారు చేయడం జరిగింది. ఈ మట్టి వినాయకుని తయారీ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు విజన్ విద్యా సంస్థల కరస్పాండెంట్ విశ్వనాథ్ బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో విజన్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

వినాయకచవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి - సిఐ

మాట్లాడుతున్న సిఐ సత్యబాబు

పుట్లూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త

వినాయకచవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని సిఐ సత్యబాబు తెలియచేశారు. మండల కేంద్రంలోని పోలీసుస్టేష న్‌లో మండలం లోని వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులతో మంగళవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భ ంగా సిఐ మాట్లాడు తూ వినాయ కుని విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరన్నారు. వినాయక ఉత్సవా లను ఎవరికి అసౌకర్యం, ఇబ్బందులు కలిగించకుండా ఆహ్లాదవాతావరణంలో జరుపుకోవాలన్నారు. ఉత్సవాల నిర్వహణలో ప్రతి ఒక్కరూ మతసామరస్యాన్ని పాటించాలన్నారు. ఉత్సవాలు నిర్వహించే మంటపాల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా నిర్వాహకులు బాధ్యత వహించాలని సిఐ తెలియచేశారు.

పంచాయితీ కార్యదర్శులు,ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు

ఆత్మకూరు ఆగష్టు 26 ప్రభాతవార్త

మండలంలో గల మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు,మండల ఇంజనీరింగ్ అసిస్టెంట్లుతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ లక్ష్మినరసింహ మాట్లాడుతూ అధికారులు తప్పకుండా నిర్దేశించిన సమయానికి కార్యాలయానికి హాజరుకావాలని,గ్రామాల్లో జరుగుతున్న ఇంటింటి చెత్త సేకరణ,నిర్వహణ సక్రమంగా జరుగునట్లు చూడాలని ఆదేశించారు.పారిశుద్ధ్య కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి వారిని భాగస్వాములుగా చేసి గ్రామపంచాయితీ శుభ్రం గా ఉండునట్లు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రజల భాగస్వామ్యం లేనిది ఏకార్యక్రమం విజయం సాధించదని తెలిపారు.స్వామిత్వ కౌశలము మొదలగు సర్వేలను నిర్ణత కాలంలో ఖచ్చితంగా పూర్తిచేయాలని ఆదేశించారు. మంజూరైనా ఇళ్లను ప్రభుత్వ నిబంధనల మేరకు పూర్తి చేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మి నరసింహ,హౌసింగ్ డిఇ శ్రీమన్నారాయణ.డిప్యూటి ఎంపిడిఓ కామక్క,ఆర్‌డబ్ల్యూ ఎస్ ఎస్ ఏఈ శివకుమార్, హౌసింగ్ ఏఈ జమీల్ భాషా,ఏఓ నాగ కృష్ణయ్య,మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయితీ అధికారులతో సమీక్ష సమావేశం మాట్లాడుతున్న ఎంపిడిఓ

ఫెర్టిలైజర్ దుకాణాలపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల విస్తృత తనిఖీలు

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 26 ప్రభాతవార్త

అనంతపురము ఉమ్మడి జిల్లా విజిలెన్స్ అండ్ ఎంఫోర్సుమెంట్ అధికారి వై బి పి టిఏ . ప్రసాద్ ఆదేశాల మేరకు మంగళవారం అనంతపురము జిల్లా మరియు శ్రీ సత్య సాయి జిల్లాలలో ఎరువుల దుకాణాలలో తనిఖీలు నిర్వహించడమైనది. ఇందులో భాగముగా 7 ఎరువుల దుకాణాలలో తనిఖీలు చేయడమైనది. తనిఖీలలో 4 ఎరువుల దుకాణాలలో భౌతిక నిలువలు, ఈ పాస్ మిషన్ లో వున్న నిలువలతో పోల్చి చూసినపుడు స్వల్ప వ్యత్యాసాలు గుర్తించడం జరిగినది. ఇది క్లాస్ 3 , 4, ఎఫ్ సి ఓ యాక్ట్ 1985 మేరకు 3.53 లక్షల విలువ గల వివిధ రకముల 27.86 మెట్రిక్ టన్నుల ఎరువులను తాత్కాలికంగా అమ్మకం నిలుపుదల చేయమని సంబంధిత వ్యవసాయాధికారుల ద్వారా నోటిసు ఇవ్వడం జరిగినది. యూరియాను కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు అమ్మడం, స్టాకు వున్నా నో స్టాక్ బోర్డు పెట్టడం లాంటివి చేసి రైతులకు ఇబ్బందులు గురిచేసిన ఎడలా సంబదిత బాధ్యులపై భారతీయ న్యాయ సంహిత చట్టం, 2023, ఎఫ్ సి ఓ 1985 మరియు ఈసీ యాక్ట్, 1955 మేరకు కఠినమైన చర్యలు తీసుకోబడును అని ప్రాంతీయ నిఘా అధికారి వై బి పి టి ఎ. ప్రసాద్ హెచ్చరించారు. సిఐ కే. శ్రీనివాసులు; వ్యవసాదికారి: శ జే. వాసుప్రకాష్; డి సి టి ఓ బి.సురేష్ కుమార్; ఎస్సై జి. గోపాలుడు, విజిలెన్సు సిబ్బంది మరియు వ్యవసాయాది కారులు: ఎన్.ఎం. ముస్తఫా, శ కె. సాయి లక్ష్మీ, ఏ. వెంకటకుమార్ లు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్స్ దుకాణాలపై దాడి చేసిన విజిలెన్స్ అధికారులు

టిడిపి కార్యాలయంలో అగ్ర నాయకుల చిత్రపటాలు ఏర్పాటు

ఓబుళదేవరచెరువు, ఆగస్టు 26, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని కొండకమర్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు, జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఇతర అగ్ర నాయకుల చిత్రపటాలను మంగళవారం ఆ పార్టీ నాయకులు ఏర్పాటు చేశారు. వీరితో పాటు మంత్రి నారా లోకేష్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూరరెడ్డితో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డిల చిత్రపటాలను ఏర్పాటు చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాలకు గౌరవం, గుర్తింపు తెలుగుదేశం పార్టీలోనే దక్కిందన్నారు. ఇందుకు టిడిపికి జీవితాంతం రుణపడి ఉండాలన్నారు. బీసీలకు రిజర్వేషన్లు, రూ 2 కిలో బియ్యం పథకం, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు మొట్టమొదటి సారిగా పింఛన్ అందించిన ఘనత టిడిపి పార్టీకే దక్కుతుందన్నారు. ఇన్ని ఫలాలు అనుభవిస్తున్నామంటే కేవలం టిడిపినే కారణం అన్నారు. కనుక వ్యవస్థాపకులను, ప్రస్తుత నాయకులను అనునిత్యం స్మరించుకోవాలన్నారు. అదే విధంగా అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రన్న పాలన ప్రజారంజకంగా సాగుతోందన్నారు. ప్రజలు యేన్డీయే పాలనను వేనోళ్లగా పొగుడుతున్నారన్నారు. మరీ ముఖ్యంగా మహిళా సాధికారి తకు పెద్దపీట వేస్తుండంతో మహళలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇందుకు కృతజ్ఞతగా వారి చిత్రపటాలను కార్యాల యంలో ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ రైతు మీడియా కోఆర్డినేటర్ జాకీర్ అహ్మద్, నాయకులు చక్రదర్ నాయుడు, వినోద్ నాయుడు, ఇడగుట్ట ఆంజ నేయులు, సన్నగాళ్ల గంగాద్రి, దండగల చన్నకేశవు లు, బాల క్రిష్ణారెడ్డి, చలప తి, ఇర్షాద్, నరసింహారెడ్డి, రఘురామిరెడ్డి, డీలర్లు షమూన్, గంగులప్ప, సంఘాల శీన, సురేష్, బడిశం నరసింహులుతదితరులు పాల్గొన్నారు.

అగ్రనాయకుల ఫోటోలతో టిడిపి నాయకులు

జాప్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ

అనంతపురం సిటీ, ఆగస్టు 26 ప్రభాతవార్త

జర్నలిస్టు అసోషియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్‌లో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకుని పర్యావరణ హితం కోసం మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు జాప్ నేతలు పేర్కొన్నారు. జాప్ రాష్ట్రప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు బండి సుబ్రహ్మణ్యంరెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నగర కమిటీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల నూతనంగా నియమితులైన నగర కమిటీ సభ్యులను పలువురు పాత్రికేయులు సన్నిహితులు సత్కరించారు. కార్యక్రమంలో నగరాధ్యక్షులు చెరుకూరు రామాంజినేయులు, నగర ఉపాధ్యక్షులు మల్లికార్జున, నగర కార్యదర్శి కుంచెపు భాస్కర్, సహాయ కార్యదర్శి ఎనుముల కుళ్లాయప్ప, కోశాధికారి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జాప్ నాయకుడిని సన్మానిస్తున్న నేతలు

సజావుగా జరిగిన చక్కర వేలంపాట

నార్పల ఆగస్టు 26, ప్రభాతవార్త నార్పల మండలం గుగుడు గ్రామంలో వెలిసిన గుగుడు కుళాయి స్వామి ఉత్సవాలలో పోగైన చక్కెరను ఆలయ ఈవో శోభ ఆధ్వర్యంలో ఆగస్టు 23న బహిరంగంగా చక్కర వేలంపాట జరిగింది. కేజీ చక్కర 36 రూపాయల 50 పైసలు లు వేలంపాట పోయిందని ఆలయ కమిటీ వారు ఆలయ కమిటీ వారు ఒక ప్రకటనలో తెలియజేశారు. మొహరం పండుగ ఉత్సవాలలో మొత్తం కేజీలు 6624 కేజీ లు ఉండగా అందుకు 2,41,776 రూపాయలు నగదు మొత్తాన్ని ఆలయ కమిటీ వారికి పాటదారుడు చెల్లించారు.

చక్కెర వేలంపాట వేస్తున్న దృశ్యం

.డ్రైనేజీ కాలువ పూడ్చివేత పై పిర్యాదు

ఎంపీడీవో కార్యాలయం ఏవో రామకృష్ణ వినతిపత్రం అందజేస్తున్న నూరుద్దీన్ కాలనీవాసులు

డ్రైనేజీ కాలువల ను అక్రమంగా జెసిపి తో పూడి చేస్తున్న దృశ్యం

నల్లచెరువు ఆగస్టు: 26 ప్రభాతవార్త మండల కేంద్రంలోని నూరుద్దీన్ కాలనీలో మురుగు నీరు వెళ్లేందుకు పంచాయితీ అధికారులు నిర్మించిన డ్రైనేజీ కాలువను అదే కాలనీకి చెందిన బాబా ఫకృద్దీన్ అనే వ్యక్తి జేసిబీ తో పూడ్చివేయడానికి పన్నాగం పడ్డాడు కాలనీ వాసులు జేసీబీని అడ్డుకున్నారు. డ్రైనేజి కాలువను పూడ్చివేస్తే మురుగు నీరు రోడ్లపై పారుతుందని కాలనీ వాసులు వాపోయారు. అధికారుల అనుమతులు లేకుండా డ్రైనేజీ కాలువను పూడ్చివేసే ప్రయత్నం చేసిన బాబా ఫ్రకృద్దీన్ పై చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ కార్యాలయంలో. ఏవో రామకృష్ణకు నూరుద్దీన్ కాలనీ వాసులు వినతి పత్రం అందజేశారు.

కాలుష్య రహిత వినాయక చవితిని జరుపుకుందాం అర్బన్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ జేఎల్ మురళీధర్

అర్బన్ బ్యాంక్ నందు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

అనంతపురం వైద్యం ఆగస్టు 26 ప్రభాతవార్త . నగరంలోని సుభాష్ రోడ్ లో ఉన్న అర్బన్ బ్యాంకు లో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా చైర్మన్ మురళీధర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలని ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను నివారించాలని కోరారు, ఎందుకంటే అవి నీటి వనరులను కలుషితం చేస్తాయి. నీటిలోని జల ప్రాణులను కూడా హరిస్తాయని. పర్యావరణాన్ని కలుషితం చేయడం వల్ల ప్రత్యక్షంగాను పరచంగానూ మనిషి జీవన వైవిధ్యాలలో అనేక ఆరోగ్య సమస్యలు తెచ్చుకుంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ , సుంకర రమేష్ ,రోళ్ళ భాస్కర్ , అనిల్ నాయుడు, బ్యాంక్ సీఈఓ ఏం విజయభాస్కర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

బ్యాంకు సిబ్బందికి మట్టి వినాయక ప్రతిమలను అందజేస్తున్న బ్యాంక్ చైర్మన్ జేఎల్ మురళీధర్

కోమటికుంట్లలో విషాదం

- విద్యుత్‌షాక్‌తో విద్యార్థి మృతి

పుట్లూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త

పుట్లూరు మండలం కోమటికుంట్ల గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన సాయినాథ్, సుజాతల కుమారుడు వసుపులేటి రాజేష్ (18) విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందాడు. వివరాలు ఇలా వున్నాయి. వినాయకచవితి ఉత్సవాల సందర్భంగా కోమటికుంట్ల గ్రామంలోని రామాలయం వద్ద వినాయకుని మండపానికి డెకరేషన్ లైట్లు ఏర్పాటు చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు రాజేష్ విద్యుత్‌షాక్‌కు గురై కిందపడిపోయాడు. దీంతో అక్కడున్న వారు అతన్ని వెంటనే చికిత్స నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించగా వైద్యులు పరిశీలించి అతను మృతిచెందినట్లు ధృవీకరించారు. రాజేష్ తాడిపత్రి పట్టణంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

మృతి చెందిన రాజేష్

వినాయకచవితి వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

-ఎస్ఐ రామాంజనేయరెడ్డి

యల్లనూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త

వినాయకచవితి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా అందరూ సహకరించాలన్నారు. విగ్రహాల ఊరేగింపు సమయంలో పోలీసుల సూచనలు పాటించాలన్నారు. ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను జరుపుకోవాలని ఎస్ఐ తెలియచేశారు.

ఎస్ఐ రామాంజనేయరెడ్డి

నగరంలో పలుచోట్ల మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

అనంతపురం వైద్యం ఆగస్టు 26 ప్రభాతవార్త

విఘ్నాయక చవితిని పురస్కరించుకొని నగరంలో పలుచోట్ల మట్టి వినాయక ప్రతిమలను పలు స్వచ్ఛంద సంస్థలు వ్యక్తులు పంపిణీ చేశారు.ప్రెస్ క్లబ్ వేదికగా.. ...అనంతపురం ప్రెస్ క్లబ్ వేదికగా ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బాలస్వామి డిస్కవరీ అనంతపురం వ్యవస్థాపకులు అనిల్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. శ్రీ కళా పీఠం ఆధ్వర్యంలో.....శ్రీ కళా పీఠం ఆధ్వర్యంలో పాత ఊర్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ప్రజలకు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేశారు

శ్రీ కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు ఉమాదేవి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి మూడో పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ శాంతి లాల్ హాజరై విగ్రహాలను పంపిణీ చేశారు. అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో....వైయస్సార్ సిపి నాయకులు అనిల్ కుమార్ గౌడ్ అధ్యక్షతన మొదటి రోడ్డు లో ఉన్న అతని కార్యాలయం ఆవరణలో మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేశారు విగ్రహాలతో పాటు గరిక పూలు వెలగ పండ్లు సైతం అందజేశారు. ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీలో ఆధ్వర్యంలో.....ఎస్ ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో కురుగుంట గ్రామంలో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ రోళ్ళ భాస్కర్ ,ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ సహాయ కార్యదర్శి కే .మహేంద్ర, సోనీ, ఇండియన్ రెడ్ క్రాస్ వాలంటరీ జే. బాలాజీ ,మై భారత్ వాలంటరీ కురబ దివ్య తేజ ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తేజస్విని తదితరులు పాల్గొన్నారు

బార్ల లైసెన్స్ అప్లికేషన్ గడువు పెంపు

అనంతపురం వైద్యం ఆగస్టు 26 ప్రభాతవాక్తొత్త బార్ల ఏర్పాటు పాలసీలో భాగంగా అప్లికేషన్ స్వీకరించే తేదీని ఈనెల 26వ తేదీ నుండి 29వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు పొడిగించబడినట్లు ప్రోహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య ఒక ప్రకటనలో తెలిపారు ఈనెల 30వ తేదీ ఉదయం 8 గంటలకు జిల్లా పరిషత్ హాలులో లాటరీ ప్రక్రియ ద్వారా కొత్త బార్లను ఏర్పాటు చేయడానికి లైసెన్స్ మంజూరు చేస్తామని పేర్కొన్నారు.

గ్రామాల్లో పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు - జడ్పీ సీఈఓ శివశంకర్

ఆత్మకూరు, ఆగష్టు 26 ప్రభాతవార్త

పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం చేసి ప్రజలను ఇబ్బందులు గురి చేస్తే కఠిన చర్చలు ఉంటాయని జెడ్పీ సీఈఓ శివశంకర్ హెచ్చరించారు. మంగళవారం మండల పరిధిలోని పంపనూరు గ్రామంలో ఆకస్మిక పర్యటన చేశారు.ఈ సందర్భంగా ఆయన గ్రామంలో పర్యటిస్తూ పారిశుద్ధ్య పనులను,ఇంటింటి చెత్త సేకరణను,పారిశుద్ధ్య కార్యక్రమాలును పరిశీలించారు.గ్రామ ప్రజలతో గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలు ఎలా జరుగుచున్నవి,చెత్త సేకరణ ఏవిధంగా జరుగుతున్నది మీరు సంతృప్తిగా ఉన్నారాని మొదలగు విషయాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని,గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకో వాలని తెలియజేశారు.పారిశుద్ధ్య కార్మికులు ప్రజల సహకారాన్ని తీసుకొని గ్రామం పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.అనంతరం గ్రామ సచివాలయను సందర్శించారు.ఈ కార్యక్ర మంలో ఎంపిడిఓ లక్ష్మినరసింహా, పంచా యితీ కార్యదర్శి శిరీష,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంపనూరు లో పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ శివశంకర్

తల్లి కష్టానికి ఫలితం - తనయుడుకి డీఎస్సీలో 21 ర్యాంక్

ఆత్మకూరు ఆగష్టు 26 ప్రభాతవార్త

మండల పరిధిలోని పి.యాలేరు నివాసి తలారి వరాలమ్మ కుమారుడు తలారి అక్కులన్న ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ ఫలితాలల్లో జిల్లాలో 21 వ ర్యాంక్ సాధించి తమ ప్రతిభను చాటి ఉపాధ్యాయ వృత్తికి ఎంపిక య్యాడు.తల్లి తమ కుమారులకు తండ్రి లేని లోటును తీర్చుతూ తమ ఇద్దరు కుమారులను కష్టపడి ఉన్నత విద్యను చదివించినది.తలారి అక్కులన్న ఎస్కెయూని వర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసించారని,ఇటీవల జరిగిన డీఎస్సీ పరీక్షల్లో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో 21 ర్యాంక్ సాధించి పి,డి ఉద్యోగానికి అర్హత సాధించాడు. అక్కులన్నకు ఉద్యోగం వచ్చినందుకు గ్రామస్థులు,తోటి స్నేహితులు హర్షంవ్యక్తం చేస్తూ అభినందనలు తెలపారు.

తలారి అక్కులన్న

పర్యవరణ హితం కోసం మట్టి విగ్రహాలనే పూజిద్దాం - బిజెపి నేతలు

అనంతపురం సిటీ, ఆగస్టు 26 ప్రభాతవార్త

పర్యవరణ హితం కోసం వినాయక చవితి పర్వదినం సందర్భంగా మట్టి విగ్రహాలనే పూజిద్దామని బిజెపి జిల్లా అధ్ యక్షులు కొనకొండ్ల రాజేష్, రాష్ట్ర సెల్ కన్వీనర్ కనంపల్లి చిరంజీవిరెడ్డిలు పేర్కొన్నారు. నగరంలోని హౌసింగ్ బోర్డులో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో వెయ్యి మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, రాష్ట్ర సెల్ కన్వీనర్ కనంపల్లి చిరంజీవిరెడ్డిలు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతియేటా హౌసింగ్ బోర్డులో అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తుం డటం అభినం దనీయమన్నారు. కులాలు, మతాలకు అతీతంగా నిర్వహించే ఏకైక పండుగ వినాయక చవితి మాత్రమే అన్నారు. ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలనే పూజించాలని వారు సూచించారు. కార్యక్రమంలో పలువురు బిజెపి నేతలు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలందరికీ వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు
జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్

కలెక్టర్ వినోద్ కుమార్

అనంతపురం, కలెక్టరేట్

ఆగస్టు 26 ప్రభాతవార్త వినా యక చవితి సందర్భంగా జిల్లాలోని ప్రజలం దరూ భక్తి శ్రద్ధలతో పర్యావరణ హితంగా ఉత్సవాలు జరుపుకో వాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ ఒక ప్రకట నలో వినా యక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వినాయక చవితి ఎంతో పవిత్రమైన పండుగ అని, అన్ని విఘ్నాలను, సంకటాలను హరించి విజయాన్ని అందించే వినాయక చవితి పండుగ సందర్భ ంగా ప్రజలందరి ఇంటా విఘ్నాలు తొలగి వారు ఆయు ఆరోగ్యాలతో, సుఖ సంతోషాలతో, సౌభాగ్యాలతో సిరి సంపదలతో తుల తూగాలని సుహృద్భావ వాతా వరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని, సహజ రంగులతో తయారు చేసిన మట్టి విగ్రహాలను ఉపయోగించాలని, పర్యావరణానికి హాని చేసే కృత్రిమ రంగులతో తయారు చేసిన విగ్రహాలను వాడరాదని, ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడేలా మట్టి వినాయకులని ఉపయోగించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

టిడిపి విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

టిడిపి జెండాను ఆవిష్కరిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

శింగనమల,

ఆగస్టు 26 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని ఎంవైఆర్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం జరిగిన తెలుగుదేశం పార్టీ అనంతపురం పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశంలో పార్లమెంట్ పార్టీ కమిటీ ఏర్పాటు కోసం నియమించిన త్రి సభ్య కమిటీ సభ్యులైన మంత్రి డోలా డా.బాలవీరాంజినేయస్వామి, పలమనేరు ఎమ్మెల్యే అమర్‌నాథ్‌రెడ్డి , షాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు, ఆర్థిక మంత్రి పయ్యా వుల కేశవ్, జిల్లా ఎంపి, ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావశ్రీ సమావేశంలో పాల్గొన్నారు.

ఏళ్ల తరబడిగా తీరని సమస్యకు నేడు పరిష్కారం !
- లింగనపల్లి గ్రామస్తుల విద్యుత్ లైన్ సమస్యలను తీర్చిన ఎమ్మెల్యే పరిటాల సునీత

దగ్గరుండి విద్యుత్ లైన్ సమస్యలను పరిష్కరిస్తున్న టిడిపి నేతలు

రాప్తాడు,

ఆగస్టు 26 ప్రభాతవార్త

నాడు ఎన్నికల ప్రచారంలో రాప్తాడు మండల పరిధిలోని లింగనపల్లి గ్రామస్తులు ఎన్నో సంవత్సరాల నుంచి తమ గ్రామంలో విద్యుత్ లైన్లు ఇళ్ల పై నుంచే వేలాడుతుండటం తో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో అని భయభ్రాంతులకు గురైన గ్రామ ప్రజలు పలుమార్లు ప్రజా ప్రతినిధులకు, అధికారులకు వారి మొర విన్నవించుకున్నా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ తమ మొరను పరిటాల సునీతకు విన్న వించుకున్నారు. వారికి ఇచ్చిన మాట ప్రకారం మంగళవారం ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు. .మండల టీడీపీ ఇంచార్జి ధర్మవరపు మురళీ నూతన విద్యుత్ స్తంభాలను ఎత్తించి ఊరి బయట మీదుగా విద్యుత్ లైన్లు వెళ్ళే విధంగా దగ్గరుండి పనులు పూర్తి చేయించారు. లింగలపల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే పరిటాల సునీతకు, మండల ఇన్చార్జ్ ధర్మవరపు మురళికి కృతజ్ఞ తలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల, కన్వీనర్ పంపు కొండ ప్ప, టిడిపి మండల యూత్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దగ్గుపా టి శ్రీనివాసులు, స్థానిక టీడీపీ నాయకులు, అధికారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు
ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె

పుట్టపర్తి టౌన్, ఆగస్టు 26, ప్రభాతవార్త

హిందువులు పవిత్రముగా జరుపుకునే పండుగ వినాయక చవితి అని ఈ పండుగ సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. వినాయక చవితి పండుగ సందర్భంగా ఊరు వాడ పచ్చని పందిళ్లతో ఆది పూజ్యున్ని ప్రతిష్టించుకుని బుధవారం పండుగ జరుపుకునే ప్రతి ఒక్కరికి ఆ వినాయకుడు విఘ్నాలను తొలగించి అందరి జీవితాల్లో ఆనందం ,ఆరోగ్యం ,ఐశ్వర్యంతో నింపాలని దేవుని కోరుకుంటున్నట్లు తెలిపారు. మోక్షం, మంగళం, మాధుర్యం ప్రసాదించే గణనాథుడి ఆశీస్సులు మనందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ప్రజలందరికీ వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

చిరంజీవిరెడ్డిని సన్మానించిన మైనార్టీ నేత మహ్మద్ రఫి

చిరంజీవిరెడ్డిని సన్మానిస్తున్న మైనార్టీ నేత రఫి

అనంతపురం సిటీ, ఆగస్టు 26 ప్రభాతవార్త

బిజెపి రాష్ట్ర సెల్స్ కన్వీనర్‌గా నియమితులైన కనంపల్లి చిరం జీవిరెడ్డిని బిజెపి మైనార్టీ నేత మహ్మద్ రఫి శాలువాతో సత్కరి ంచి, పూలమాలలు వేసి సన్మానిం చారు. బిజెపి బలోపేతం కోసం చిరంజీవిరెడ్డి చేస్తున్న సేవలను గుర్తించి కీలకమైన సెల్స్ కన్వీ నర్‌గా పార్టీ అధిష్టానం నియమించడం శుభ పరిణామం అని ఆయన పేర్కొ న్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆయన ఆకాంక్షిం చారు. ఈ సందర్భంగా చిరంజీవిరెడ్డి మాట్లాడుతూ.. అందరి సహకారంతో క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసే దిశగా పని చేద్దామని సూచిం చారు. కార్యక్రమంలో బిజెపి నేతలు సుదర్శన్, అంజన్న, నాగరాజు, శ్రీనివాసరాజు, రంజిత్, మలోలా తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుని విగ్రహాలను నెలకొల్పి పర్యావరణాన్ని రక్షిద్దాం
- బిజేపి రాష్ట్ర నాయకులు కన్నంపల్లి చిరంజీవిరెడ్డి

మాట్లాడుతున్న బిజేపి రాష్ట్ర నాయకులు కన్నంపల్లి చిరంజీవిరెడ్డి.

మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న బిజేపి రాష్ట్ర నాయకులు కన్నంపల్లి చిరంజీవిరెడ్డి

పామిడి, ఆగస్టు 26 ప్రభాతవార్త

ప్రతిఒక్కరూ మట్టి వినాయకుని విగ్రహాలను నెలకొల్పుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలని రాష్ట్ర బిజేపి నాయకులు కన్నంపల్లి చిరంజీవిరెడ్డి పిలుపునిచ్చారు. వినాయకచవితి పండుకను పురష్క రించుకుని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం నందు మంగళ వారం బిజేపి రాష్ట్ర నాయకులు కన్నంపల్లి చిరంజీవిరెడ్డి హిందు వులకు 600 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశా రు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుని విగ్రహాలను నీటిలో కరిగిపోకుండా రసాయన పదార్థాలతో తయారు చేయటం కారణం గా పర్యావరణానికి ముప్పువాటిళ్ళుతూ భావితరాల భవిష్య త్తుకు ప్రమాదం సంబవించే అవకాశముందని అందువల్ల అలాంటి విగ్రహా లను నెలకొల్పవద్దని తెలిపారు. ప్రజలంతా ప్లాస్టర్ పారిస్‌తో తయారు చేసిన వినాయక విగ్రహా లను నివారించి మట్టి వినాయక విగ్రహా లను మాత్రమే ఉపయోగిం చాలని సూచించారు. ఈకార్యక్రమంలో గణేష్ ఉత్స వ కమిటి జిల్లా కార్యదర్శి జోజోడే కుమార్, ఆర్యవైశ్య గణేష్ ఉత్స వ సమితి అధ్య క్షులు రామ్మోహన్, లయన్స్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు రఘువీ ర్‌రావు, పట్రా శ్రీనివాసులు, ఆర్యవైశ్యసంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే.నారా యణ మూర్తి, పట్టణ ఉపాధ్యక్షులు నల్లయ్య, బిజేపి అధ్యక్ష కార్యదర్శులు అంజినాయక్, కుమార స్వామి, హిందూ సోద రులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ భవనం ఏర్పాటుకు మంజూరు చేయండి
- శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

నియోజకవర్గ సమస్యలపై మంత్రితో చర్చిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, ఆగస్టు 26 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా టిడిపి పార్లమెంట్ కమిటీ సమావేశంలో పాల్గొనేం దుకు మంగళవారం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర సాంఘీకశాఖ మంత్రి డోలా బాలవీరాంజినేయస్వామిని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. అనంతరం నియో జకవర్గ పరిధిలోని బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలో అంబేద్కర్ భవనానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధి లోని ఎస్సీల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రత్యేక నిధులు ఇవ్వాలని కోరారు. అలాగే ఎస్సీ విద్యార్థుల వసతి గృహాలలో అదనంగా కొత్త భవనాల నిర్మాణా నికి, మౌలిక వసతుల కల్పనకు నిధులు ఇవ్వాలని తెలిపారు. ఎమ్మెల్యే విన తికి మంత్రి డోలా బాలవీరాంజినేయస్వామి సాను కూలంగా స్పందించినట్లు ఆమె తెలిపారు.

పోలీసుల తదుపరి చర్యలను నిలువరించేలా క్వాష్ పిటిషన్
ః హైకోర్టు మెట్లెక్కిన బీఎం బాలు - ప్రతివాదులుగా సీఐ ఈరన్న, ఏపీ ప్రభుత్వం

అధికారులు జప్తు చేసిన బియ్యం మిల్లు

యాడికి(తాడిపత్రి),ఆగస్టు 26, ప్రభాతవార్తఃజిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన యాడికి మండల కేంద్రంలోని బియ్యం మిల్లు జప్తుపై ఆ మిల్లు యజమాని బండిమేకల బలరామయ్య(బీఎం బాలు) ఇటీవల హైకోర్టును ఆశ్రయించినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. యాడికి యుపీఎస్ సీఐ ఈరన్నను, ఏపీ ప్రభుత్వాన్ని ప్రతివాదులుగా చేర్చి సీఆర్ఎల్‌పీ కేటగిరీ(సీఆర్ఎల్‌పీః8755ః2025) కింద అతను హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేసినట్లు, బీఎం బాలుకు అనుకూలంగా హైకోర్టు స్టే మంజూరు చేసినట్లు సమాచారం. తనపై జారీ చేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను రీకాల్ చేయాలని, తనపై నమోదు చేసిన తప్పుడు ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని, తన ప్రాథమిక హక్కులకు భంగం కలిగేలా నమోదు చేసిన క్రిమినల్ కేసు నుంచి రక్షించాలని కోరుతూ సెక్షన్ 528 బీఎన్ఎస్ఎస్ కింద బీఎం బాలు హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిసింది. బీఎం బాలు తరపు న్యాయవాది శ్రవణ్‌కుమార్ వాదనలు విన్న జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాపతో కూడిన ఏక సభ్య ధర్మాసనం బాలుపై పోలీసుల తదుపరి చర్యలను నిలువరిస్తూ స్టే విధించినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ నెల 19న అతను హైకోర్టులో మధ్యంతర దరఖాస్తు(ఇంటర్‌లోక్యుటరీ అప్లికేషన్)(ఐఎ)చేసుకోవడం, అది హైకోర్టులో ఈ నెల 20న అన్ని అభ్యంతరాలను అనుసరిస్తూ రిజిస్ట్రేషన్ కావ డం, ఈ నెల 21న పోలీసుల తదుపరి చర్యలను నిలువరి స్తూ సదరు దరఖాస్తుపై హైకో ర్టు తుది ఉత్తర్వులను వెలువరి ంచినట్లు సమాచారం. కొంత అత్యవసర ఉపశమనం కోసం, కొన్ని కొత్త వాస్తవాలను కోర్టుకు తెలియజేయడానికి ఈ మధ్యంతర దరఖాస్తును దాఖలు చేసినట్లు, ఈ దరఖాస్తుపై కోర్టు ఉత్త ర్వులు ఇచ్చినట్లు తెలిసింది.

ః అధికారులే సహకరిస్తు న్నారా..? ఈ బియ్యం మిల్లు జప్తులో కొన్ని తప్పిదాలతో కొం దరు అధికారులే పరోక్షంగా సహకరిస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సంఘటనలో తనకు లేని అధికారాన్ని ప్రయోగించి కేసు తేలిపోయేలా ఓ అధికారి సహకరించారని, ఇప్పుడు అదే క్వాష్ పిటిషన్‌కు బలం చేకూర్చిందనే వాదనలు పోలీసు వర్గాల్లో చర్చ సాగుతోంది. బియ్యం మిల్లు జప్తులో బౌతిక ఆధారం ఒకలా మహాజరులో మరోలా ఉండటమే ఇందుకు తార్కాణమనే చర్చ నడుస్తోంది. ఉన్నతాధికారులు పూర్తి స్థాయి విచారణ చేపడితే మరిన్ని వాస్తవాలు వెలుగు చూసే అవకాశం ఉంది.

రీ వెరిఫికేషన్ పేరుతో పింఛన్లు తొలగించడం దారుణం
- అర్హులందరికీ పింఛన్లు పంపిణీ చేయాలి

ఎంపిడిఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న వైసిపి నేతలు

ఎంపిడిఓ భాస్కర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

శింగనమల, ఆగస్టు 26 ప్రభాతవార్త

ప్రభుత్వం రీ వెరిఫికేషన్ పేరుతో దివ్యాంగుల పెన్షన్లను తొలగించడం దారుణమని వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ పూల ప్రసాద్, మాజీ నియో జకవర్గ సమన్వయ కర్త ఎం.వీరాంజినోయు లు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద పెన్షన్ తొలగించిన దివ్యాంగులతో కలిసి వైఎస్ ఆర్‌సిపి నేతలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జీవన ఉపాధి కోల్పోయే విధంగా కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి మండల వ్యాప్తంగా వందల సంఖ్యలో దివ్యా ంగుల పెన్షన్లు తొలగించడం దారుణమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ఎంపిడిఓ భాస్కర్‌కు వినతిపత్రం అందించారు. అర్హులైన దివ్యాంగులకు ప్రతి ఒక్కరికి తక్షణమే పెన్షన్ అమలు చేయాలని, లేకుంటే దివ్యా ంగుల తరుపున వైఎస్ఆర్‌సిపి రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామన్నారు. ప్రభుత్వం దివ్యాంగుల పట్ల అమానుషంగా వ్యవహరిస్తోందని, విధి వంచితులు అయిన వారిపట్ల మానవతా దృక్పథంతో ఉండాల్సింది పోయి వారిని తీవ్రంగా వేదిస్తోందని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి దివ్యాంగులందరికీ పెన్షన్‌ను వెంటనే పునరుద్ధరించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు ఆలీ బాషా, నాగలగుడ్డం దాసరి వెంకటరమణ, దిద్దుకుంట భాస్కర్‌రెడ్డి, మలికార్జున రెడ్డి, పత్తి లక్ష్మినారాయణరెడ్డి, నూర్ మహ్మద్, శివపురం వెంకటరమణ, గురుగుంట్ల సర్పంచు వెంకటరాముడు, ఎం.వీరాంజినేయులు, శివమ్మ, చిత్తరసేడు నాగార్జున, గోపాలరెడ్డి, మట్లగొంది నరసింహులు, ఆదిశే షు, మండల వికలాంగుల సంఘం అధ్యక్షులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆ క్షేత్రసహాయకులకు రాజకీయ గ్రహణం
ః క్షేత్రసహాయకులు..చదరంగంలో పావులు..! ః నాయకులు సూత్రధారులు..అధికారులు పాత్రధారులు

ఇన్‌ఛార్జి ఏపీవో పుల్లారెడ్డి ఎదుట వ్యక్తిగత విచారణకు హాజరైన వెంకట్రాముడు

-కొందరు నాయకుల వేదింపులకు గురవుతున్న క్షేత్ర సహాయకులు

తాడిపత్రి,ఆగస్టు26,ప్రభాతవార్తః వ్యవసాయ కూలీలకు, సాధారణ కూలీలకు ఉన్నచోటనే ఉపాధి కల్పించాలనే సదుద్దేశంతో ప్రవేశ పెట్టిన జాతీయ ఉపాధి హామీ పథకం క్రమేణా అక్రమాలకు, అక్రమార్కులకు ఉపాధిగా మారింది. ప్రభుత్వం మారినప్పుడల్లా పగ్గాలు పట్టే ప్రతి పార్టీకి చెందిన గ్రామస్థాయి నాయకులు ఈ ఉపాధి హామీకి చెందిన క్షేత్ర సహాయకులను సంపాదనా మార్గాలుగా మార్చేస్తున్నారు. ఉపాధి హామీ పథకంలో బినామీల సునామీని సృష్టించి తమ జేబులు నింపే క్షేత్రసహాయకులకే పెద్దపీట వేస్తూ వారిని రాజకీయ చదరంగంలో పావులుగా వాడుకుంటున్నారు. తాము చెప్పినట్లు బినామీలను చేర్చకపోయినా, తాము కోరిన స్థాయిలో సంపాదన ఇవ్వకపోయినా ఆయా పార్టీల నాయకులు అధికారులను పాత్రధారులుగా మార్చి నాటకం రక్తికట్టిస్తున్నారు. ఇందుకు యాడికి మండలం మినహాయింపేమీ కాదు. ఈ మండలంలో 15 మంది క్షేత్ర సహాయకులు ఉంటే ప్రభుత్వం మారినప్పుడల్లా వీరిని మార్చేస్తున్నారు. కానీ వేములపాడు, లక్షుంపల్లి, నిట్టూరు పంచాయతీలకు చెందిన క్షేత్ర సహాయకులు గత 20 ఏళ్లుగా ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్నారు.

గత ఏడాదిన్నర నుంచి వీరికి కూడా రాజకీయ గ్రహణం పట్టడం తో దిన దిన గండం నూరేళ్ల ఆయుష్షు అనే చందంగా విధులు నిర్వహిం చాల్సి వస్తోంది. అధికారాన్ని ప్రయోగించి వీరు విధులకు గైర్హాజరు అవుతున్నారని, మండల స్థాయి అధికారులు చెప్పిన విధులు నిర్వహించడం లేదని, వారాంతపు సమావేశాలకు హాజరు కావడం లేదని సాకులు చూపి విధుల నుంచి తప్పించేలా అధికారులతో పావులు కదుపుతున్నారు. బలవం తపు రాజీనామాలకు గాని, రాజకీయ ఒత్తిళ్లకు గాని, అధికారుల వేదింపులకు గాని వెరవక చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా పోరాటం సాగిస్తుండటంతో వ్యక్తిగత విచారణల పేరుతో మండల స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు వీరిని తిప్పుకుంటున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన విధులు నిర్వహిస్తామంటే మస్టర్లు ఇవ్వకుండా, వారాంతపు సమావేశాల కు వస్తే అవసరం లేదు వెళ్లమ ంటూ మౌఖిక ఆదేశాలిస్తూ, కులం పేరుతో భయపెడు తున్నారంటూ నిరాధార ఆరోపణలతో మండల స్థాయి అధికారుల ు జిల్లా స్థాయి అధికా రులకు నివేదికలు పంపడం చూస్తుంటే పాత్రధారులు అధికారులే అయినా సూత్రధా రులు నాయకులేనని తమకు తెలుసని బాధిత క్షేత్రసహాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. చట్టబద్ధంగా న్యాయ పోరాటం చేస్తామని, అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని, నాయకులు చెప్పినట్లు విని, అధికారుల వేదింపులకు జడిసి పేదలకు వరంలా మారిన ఉపాధి హామీ పథకాన్ని మరింత దిగజారి పోనివ్వమని ఈ క్షేత్ర సహాయకులు లక్షుంపల్లి రంగస్వా మి, వేములపాడు వెంకట్రాముడు, నిట్టూరు రంగస్వామి పేర్కొం టున్నారు. తాఖీదులకు, సంజాయిషీలకు సమాధానాలు చెబుతున్నా పదేపదే అవే ఆరోపణలు, అవే విచారణలు ఎదుర్కొంటున్నామని వారు వాపోతున్నారు.

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో వినాయకుల విగ్రహాలు, క్లాత్ బ్యాగుల వితరణ

మట్టి విగ్రహాలు, క్లాత్ బ్యాగులను చూపుతున్న అధ్యాపకులు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో బాటనీ డిపార్ట్మెంట్, యూత్ రెడ్ క్రాస్ యూత్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలు, క్లాత్ బ్యాగులు కళాశాలలోని టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌లకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ పద్మశ్రీ మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా మంచిదన్నారు. వాతావరణం కలుషితం కాదని అన్నారు. అలాగే వైస్ ప్రిన్సిపాల్ సహదేవుడు మాట్లాడుతూ..వినాయక ఉత్సవాలను స్వాతంత్ర సమరంలో తిలక్ వీటిని ప్రాచుర్యంలోకి తీసుకువచ్చారని చెప్పారు. ఈ సాంప్రదాయం ఇప్పటికీ ఇలాగే కొనసాగుతూ ఉందని అన్నా రు. ఏవో వెంకటరమణ మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు పర్యావర ణానికి మేలు చేస్తాయని అన్నారు.

ప్రసాద్ మాట్లాడుతూ.. మట్టి నుంచి చేసినటు వంటి వినాయక విగ్రహాలకు ఎలాంటి రంగులు ఆపాదించకుండా అలానే పూజించి వాటిని నిమజ్జనం చేయాలని అన్నారు. బాటని ఇంచార్జ్ ఇంచార్జ్ మేడం శ్రీదేవి మాట్లాడుతూ.. వినాయక విగ్రహాల వితరణ వితరణ దాదాపు గా 10 సంవత్సరాల నుండి చేస్తూ ఉన్నామని అన్నారు. మట్టి విగ్రహాలు పర్యావరణానికి మేలు చేస్తాయని నీరు కలుషితం కాదని అన్నారు. వైఆర్‌సి కోఆర్డినేటర్ గిరిధర్ మాట్లాడుతూ.. వీధిలో పెట్టేటువంటి వినాయక విగ్రహా లన్నీ కూడా ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసి ఉంటారని, వీటికి రంగులు వేయడం కూడా జరుగుతుందని, వీటిని పండుగ తర్వాత నిమజ్జనం చేయ డం జరుగుతుందని తెలిపా రు. ఇలాంటి విగ్రహాల వల్ల నీరు కలుషితం అవుతుందని నీటిలో ఉన్నటువంటి జీవులకు ఇబ్బంది కలుగుతుందని అన్నారు. అలాగే ఏపీ క్లైమేట్ యాక్షన్ ప్రోగ్రాం అనేటువంటిది ఇండియన్ క్రాస్ ఆధ్వర్యంలో ఎన్నిక చేసినటువంటి 26 ప్రభుత్వ కళాశాలలో మాత్రమే నిర్వహిస్తున్నారని అందులో మన కాలేజీ కూడా అన్నారు. ఇందులో ఎయిర్ పొల్యూషన్, వాటర్ పొల్యూషన్స్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ గురించి సింగల్ యూస్ ఆఫ్ ప్లాస్టిక్, ట్రీ ప్లాంటేషన్ గురించి ఉన్నాయని అన్నారు. ఏపీ క్లైమేట్ యాక్షన్ ప్రోగ్రాంలో భాగంగా స్టాఫ్ అందరికీ క్లాత్ బ్యాగులు అందించారు. స్టాఫ్ అందరు కూడా ఇలాంటి అవగాహన విద్యార్థులకు, తమ తోటి వారికి అవగాహన కల్పిస్తారని అన్నారు. ఈ సందర్భంగా బృందాం మట్టి విగ్రహాల గురించి తెలుపుతూ.. వినాయ కుడుపై ఒక మంచి శ్లోకాన్ని ఆలపించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ విష్ణుప్రియ ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఉత్తేజపరిచారు. అక్బర్ బాషా సంధాన కర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరామకృష్ణ విద్యాలయంలో వినాయక చవితి వేడుకలు

మట్టి వినాయకులను పూజిస్తున్న విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త

శ్రీరామకృష్ణ విద్యాలయంలో వినాయక చవితి వేడుకలు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను వివరించారు. మట్టి వవినాయకులను ఉపయో గించడం వల్ల ప్రకృతికి హాని ఉండదని, పిఓపి (ప్లాస్టర్ ఆఫ్ పారిస్) విగ్రహాలు నీటి కాలు ష్యం, చేపల మరణాలు, మట్టి నాశనానికి దారి తీస్తాయని ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ప్రసంగాలు, పాటలు, నృత్యాల ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవాలన్న సందేశాన్ని సమాజానికి అందించారు. ఈ సందర్భంగా మట్టి వినాయకుడు -ప్రకృతికి ప్రాణం, మట్టి విగ్రహం పెట్టండి-ప్రకృతిని కాపాడండి, పర్యవరణ రక్షణే నిజమైన వినాయక పూజ అంటూ పలు శ్లోకాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఉత్సాహం చూసి ఉపాధ్యా యులు, తల్లి దండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. కరస్పాంపడెంట్ సునీత, రాజ, అనితలు మాట్లాడుతూ.. మనందరం మట్టి వినాయకులను మాత్రమే ఉపయో గించి పర్యావరణాన్ని కాపాడటంలో భాగస్వాములవ్వాలి అని సందేశం ఇచ్చారు.

అప్పుడు భార్యకు మూడు ఉద్యోగాలు. .ఇప్పుడు భర్తకు మూడు ఉద్యోగాలు
ః2025 డీఎస్సీలో టీజీటీ,ఎస్ఏ,పీజీటీ ఉద్యోగాలు దక్కించుకున్న ఆదెన్న
ః2014 డీఎస్సీలో ఎస్ఎ(తెలుగు),(సోషియల్), ఎల్‌పీ దక్కించుకున్న శంకరమ్మ
ః తెలుగు ఐచ్ఛికంగా ప్రతిభ చాటిన తూట్రాళ్లపల్లికి చెందిన భార్యాభర్తలు

2025డీఎస్సీలో మూడింట విజయం సాధించిన ఆదెన్న

భార్యాభర్తలు ఆదెన్న, శంకరమ్మ

యాడికి(తాడిపత్రి),ఆగస్టు 26, ప్రభాతవార్తః తల్లిదండ్రులకు అక్షరజ్ఞానం లేకపోయినా అక్షరం విలువ తెలిసిన వారు కావడంతో వారి ప్రోత్సాహంతోనూ, భార్య సహకారంతోనూ 46 ఏళ్ల వయసులో పేదరికాన్ని దాటుకొని విజయాన్ని వరించిన ఓ గ్రామీణ సాధకుడు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు. విజయం సాధించే వరకు మళ్లీ, మళ్లీ, మళ్లీ ప్రయత్నించు అనే సూక్తిని వంట పట్టించుకున్న యక్కలూరు ఆదెన్న మూడో ప్రయత్నంలో మూడు ఉద్యోగాలు దక్కించుకొని ప్రయత్నం దృఢంగా ఉంటే విజయం సాధ్యమేనని నిరూపించాడు. 2025 డీఎస్సీ ఫలితాల్లో టీజీటీ, ఎస్ఎ, పీజీటీ ఉద్యోగాలు దక్కించుకొని అందరి మన్ననలు పొందుతున్నాడు.

2014, 2018 డీఎస్సీ పరీక్షల్లో కొద్ది మార్కుల తేడాతో విజయం దూరమైనా నిరాశ చెందక 2025లో మూడో ప్రయత్నంలో అనుకున్నది సాధించగలిగాడు. చదువున్నా స్థిరమైన ఉద్యోగం లేకపోవడంతో ప్రయివేటు పాఠశాలల్లో పాఠాలు చెబుతూ జీవితంలో స్థిరత్వం కోసం చేయని ప్రయత్నం లేదంటున్నాడు ఆదెన్న. 2008లో పెద్దవడుగూరుకు చెందిన శంకరమ్మత